

సి. ఎస్. చంద్రశేఖర్

**"మురళీ పెళ్ళికొడుకు వాళ్ళు గుడి నుంచి బయలుదేరారట. మనం వీధి చివర్లోనే కారు ఆపి అక్కడ్నుంచి డ్యాన్స్ చేస్తూ ఇక్కడికి వద్దాం. మన వాళ్ళందరినీ పిలు" అన్నాడు జయంత్.**

మురళి పెదనాన్న కూతురి పెళ్ళి జరుగుతుంది. మామూలుగా ఏ ఫంక్షన్‌కు వెళ్ళినా కొన్ని బాధ్యతలు నెత్తిన వేసుకొని చేయడం మురళికి అలవాటే. అటువంటిది చెల్లెలి పెళ్ళి కావడంతో మరింత బిజీగా తిరుగుతున్నాడు. జయంత్ చెప్పింది విని ఉత్సాహం ఉన్నవాళ్ళందరినీ పిలుచుకొని వీధి చివరకు వెళ్ళాడు. భజంత్రీలవాళ్లు వీళ్ళను అనుసరించారు.

కారు వీధి మలుపు దగ్గరకు రాగానే ఆపి పెళ్ళి కొడుకు భజంత్రీలతో స్వాగతం చెప్పి మ్యారేజ్ హాల్‌వైపు రాసాగారు. భజంత్రీలవాళ్ళు ఉత్సాహ పరిచే సినిమా పాటలు వాయిస్తుంటే పిల్లలు, పెద్దలు డ్యాన్స్ చేయసాగారు. కుర్రాళ్ళు టపాకాయలు కాలుస్తూ, డ్యాన్స్ చేస్తూ అందరూ ఊరేగింపులా మెల్లగా కదలసాగారు.

మురళి కూడా వాళ్ళ డ్యాన్స్ ఎంజాయ్ చేస్తూ నడుస్తుంటే ఓ ఇంటి బయట ఉన్న యువకుడు "హలో సార్ ఒక్క నిమిషం" అంటూ మురళిని పిలిచాడు.

మురళి అతన్ని సమీపించి "చెప్పండి" అన్నాడు.

"పెళ్ళికి ఇవన్నీ అవసరమా? పబ్లిక్‌కు న్యూసెన్స్ కదా యిది?" అన్నాడు అతను.

"ఎవరి ఎంజాయ్‌మెంట్ వాళ్ళది. వాళ్ళు రోడ్లోనే కదా డ్యాన్స్ చేస్తున్నది. మీ ఇంట్లో చేయడం లేదు కదా" అన్నాడు మురళి అసహనంగా.

"కానీ మా ఇంట్లో హార్ట్ పేషెంటైన మా నాన్నగారు ఉన్నారు. కాస్త మానవతా దృక్పథంతో ఆలోచించండి"

"మీరు ముందే ఆ మాట చెప్పాల్సింది. నేను మా వాళ్ళకు చెబుతాను" అంటూ మురళి తనవాళ్ళ మధ్యకు వెళ్ళాడు. కానీ అక్కడ పరిస్థితి చూస్తుంటే తను చెప్పినా వాళ్ళు వినే పరిస్థితిలో లేరని అనిపించింది అతనికి. అసహాయంగా ఆ యువకుడి వైపు చూస్తూ ముందుకు కదిలాడు. అయితే టపాకాయలు కాల్చబోతున్న కుర్రాణ్ణి వారించి దూరంగా వెళ్ళి కాల్చమని చెప్పాడు.

ఊరేగింపు మ్యారేజ్ హాల్ చేరుకుంది. పెళ్ళికూతురు పూలమాల పట్టుకొని వచ్చి వరుడి మెడలో వేసింది. వాయిద్యాలు మరింత వేగంగా వాయించసాగారు. వధూవరులు కూడా డ్యాన్స్ చెయ్యసాగారు అందరి బలవంతంపైన. పిల్లలు, పెద్దలు, ఆడవాళ్ళు, మగవాళ్ళు అన్న తేడా లేక అందరూ ఒళ్ళు మైమరచి డ్యాన్స్ చేస్తున్నారు. మామూలుగా మురళి కూడా ఇటువంటివాటిలో ఉత్సాహంగా పాల్గొంటాడు. బాగా డ్యాన్స్ చేస్తాడని అతనికి పేరుంది కూడా. అయితే ఆ యువకుడితో మాట్లాడాక అతనిలో ఉత్సాహం తగ్గింది. బహుశా ఆ యువకుడు తన తండ్రి హార్ట్ పేషెంట్ అని చెప్పాక కూడా తను డ్యాన్సుల్నీ, వాయిద్యాల మోతను ఆపలేకపోయినందుకు మనసులో ఏర్పడ్డ గిల్టీ ఫీలింగ్‌వల్ల కావచ్చు.

ఇంతలో డ్యాన్స్ చేస్తున్న మురళి కజిన్ కృష్ణ దృష్టి సీరియస్‌గా ఆలోచిస్తూ నిలుచుని ఉన్న మురళిపై పడింది. 'కమాన్ మురళీ' అంటూ మురళిని తమ మధ్యకు లాక్కున్నాడు అతను. మురళి జరిగింది మరచిపోయి డ్యాన్స్ చేస్తూ తను వాళ్ళ ఆనందంలో పాలు పంచుకున్నాడు.

ఉదయం మాంగల్యధారణ అయ్యాక హాలు బయటకు వచ్చిన మురళికి ఆ యువకుడి ఇంటి ముందు జనం కనిపించారు. భయంతో ఒక్క క్షణం అతని ఒళ్ళు జలదరించింది. తనవాళ్ళు చేసిన గొడవకు ఆ యువకుడి తండ్రికి గుండెపోటులాంటిది రాలేదు కదా! ఆయనకు ఏదైనా అయితే తనూ బాధ్యుడవుతాడు. అతను చెప్పినా తను గొడవను ఆపలేకపోయాడు కనుక దగ్గరకు వెళ్ళి చూద్దామనుకున్నాడు గానీ ఆ యువకుడు గుర్తుపడితే తనను నిందించవచ్చు. ఉన్న బాధకు మరో బాధ తోడవుతుంది అనుకొని ఆ ప్రయత్నం మానుకున్నాడు.

కొంతసేపటి తర్వాత జనం ఎవరి ఇళ్ళకు వాళ్ళు పోసాగారు. తన ప్రక్కన పోతున్న ఇద్దరు ఆడవాళ్ళను ఆపి "ఏం జరిగిందండీ అక్కడ?" అని అడిగాడు వాళ్ళు అక్కడ్నుంచే రావడం చూసి.

"ఆ ఇంట్లో పెద్దాయనకు గుండెనొప్పి వచ్చింది. అసలే హార్ట్ పేషెంట్ ఆయన. కొడుకు ఉదయమే ఊరికెళ్ళాడట. ఇంట్లో అందరూ ఆడవాళ్ళే ఉన్నారు. పక్కింటివాళ్ళ సహాయంతో హాస్పిటల్‌కు తీసుకెళ్ళారు. పాపం మంచివాళ్ళకే దేవుడు అన్ని కష్టాలు పెడతాడు" అని వెళ్ళిపోయారు వారు. మురళికి ఏం చేయాలో తోచక లోపలికి వెళ్ళిపోయాడు.

గంట తర్వాత ఆ ఇంటివైపు అడుగులు వేశాడు మురళి. గేటు తెరచి లోపలికి అడుగుపెట్టాడు. కాలింగ్‌బెల్ నొక్కగానే ఓ అమ్మాయి బయటకు వచ్చింది. పాతికేళ్ళుండవచ్చు ఆమె వయసు. అందంగా ఉండటమేకాక చూడగానే గౌరవభావం కలిగేలా ఉంది. ఏడ్చినందువల్ల కళ్ళు బాగా ఎర్రబారాయి. అయితే చక్కనమ్మా చిక్కినా అందమే అన్న చందాన జుట్టు చెదరిపోయి, కళ్ళు ఎర్రబారి ఉన్నా ఆమె అందం మాత్రం చెక్కు చెదరలేదు.

### ప్రియదత్త పాఠకులకు ఉచిత వైద్య సదుపాయం

## ఉచిత కాటరాక్టు ఆపరేషన్లు

**ఆం**ధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, మహిళా విభాగం వారి సహకారంతో, ప్రముఖ నేత్ర వైద్యులు ***డా॥ ఎం.ఎన్. రాజుగారు, తమ సంధ్యా హైటెక్ కేర్‌విజన్ సెంటర్, కాళేశ్వరరావురోడ్, సూర్యారావుపేట, విజయవాడవారి*** ఆధ్వర్యంలో ప్రతిరోజు వందమందికి కాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే ఈ ఆపరేషను చేయించుకున్నవారు అదేరోజు సాయంత్రం ఇళ్ళకు వెళ్ళిపోవచ్చునని, నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ఆపరేషన్ చేయించుకున్నవారికి కళ్ళజోడు ఉచితంగా అందజేయబడుతుంది.

ప్రముఖ సంఘసేవకురాలు, రాష్ట్ర ఆర్యవైశ్య మహిళాసభ జనరల్ సెక్రటరీ, శ్రీమతి కొల్లేపల్లి రత్నావతిగారి నిర్వహణలో ఈ ఉచిత ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. వివరాలు 0866-2438956 విజయవాడకు ఫోన్‌చేసి తెలుసుకొనవచ్చు.

ఆపరేషన్ చేయించుకోదలచినవారు ఈ క్రింది కూపన్ నింపి, ఈ కూపన్‌తో డాక్టర్ ఎం.ఎన్. రాజుగార్ని కలిసి తగినవిధంగా సహాయం పొందవచ్చు. బి.పి., షుగర్ వున్నవారు అవి తగ్గేందుకయ్యే మందులు వారే సమకూర్చుకోవలసి ఉంటుంది.

**సంప్రదించే రోజులు :** వారంలో ప్రతి గురు, శుక్రవారాలు.

**సమయం :** మధ్యాహ్నం 2 గంటల నుండి మాత్రమేనని గమనించాలి.

ఈ మహత్తర అవకాశం వినియోగించుకోండి.

మరిన్ని వివరాలకు శ్రీమతి కె.రత్నావతి, రాజమండ్రి 0883-2465583కి ఫోన్ చేయవచ్చు.

**- ఎడిటర్**

**ప్రియదత్త ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఉచితకానుక**

**ఉచిత కాటరాక్ట్ ఆపరేషన్ కూపన్**

సంచిక తేదీ : **03-03-2004**

పేరు:..........................................................................

వయస్సు : ............ స్త్రీ / పు ............ వృత్తి : ............................

చిరునామా : ..................................................................

..........................................................................................

..........................................................పిన్‌కోడ్ : ............................

ఈ కూపన్ గలవారు సంవత్సరంలోగా

ఎప్పుడైనా ఉచిత ఆపరేషన్‌కు అర్హులు

వచ్చే సంచికలో పాఠకులకు మరో కొత్త ఉచిత వైద్య సదుపాయాల

వివరాలకు వచ్చేవారం చూడండి.

## ఎన్.టి.ఆర్.తో శ్రీదేవి!



త్వరలో ప్రారంభం కాబోతున్న సినిమాలో ఎన్.టి.ఆర్.తో శ్రీదేవి నటించబోతోందని బోగట్టా! అలనాటి ఎన్.టి.ఆర్‌తో హీరోయిన్‌గా నటించిన శ్రీదేవి ఇప్పటి ఎన్.టి.ఆర్. సినిమాలో ప్రముఖ పాత్ర పోషించబోతున్నట్లు తెలుస్తోంది. సినిమాల్లో నటించనంటూ భీష్మించుక్కూర్చున్న శ్రీదేవిని ప్రత్యేకంగా అడగడంతో ఆమె ఒప్పుకున్నట్లు టాలీవుడ్ ఉవాచ. అల్లరి రాముడులో నగ్మాతో, నాగలో రంభ, సింహాద్రిలో రమ్యకృష్ణతో నటించిన ఎన్.టి.ఆర్. ఇప్పుడు శ్రీదేవితో నటిస్తుండడం విశేషం. అయితే ఇంకా తుది నిర్ణయం వెలువడలేదని ఆ సినిమా యూనిట్ చెబుతోంది.

"ఎవరు కావాలండీ" అని అడిగింది మురళిని.

"మీ అన్నయ్య లేరా?" ఆమె అన్నయ్య ఊళ్ళో లేదని తెలుసుకాబట్టి ధైర్యంగా ఆ ప్రశ్న అడిగాడు.

"లేడు ఊరికెళ్ళాడు. మీరు.."

"మీ అన్నయ్య స్నేహితుడిని. మీ నాన్నగారికెలా ఉంది? హాస్పిటల్‌లో చేర్పించారని విన్నాను"

"ఇప్పుడు ఫర్వాలేదని, నొప్పి తగ్గిందని హాస్పిటల్ నుంచి మా వదిన ఫోన్ చేసింది" శివరాం కూడా అక్కడే ఉన్నాడట."

"శివరాం ఎవరు?" మురళి అడిగాడు అనాలోచితంగా.

"నిజం చెప్పండి. మీరు ఎవరి కోసం వచ్చారు?" సీరియస్‌గా అతన్నే చూస్తూ అడిగింది.

"మీ అన్నయ్య కోసం"

"మా అన్నయ్య పేరేమిటి?"

చెప్పలేక తల దించుకున్నాడు.

"మా అన్నయ్య పేరు శివరాం"

దొరికిపోయినట్టు చూశాడు మురళి. ఇక దాచిపెట్టి లాభం లేదని జరిగినదంతా ఆమెకు చెప్పి ఆమె తండ్రి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి వచ్చానని చెప్పాడు. అతని తప్పు లేకపోయినా అతను అంతగా బాధపడటం ఆమెను ఆశ్చర్యపరిచింది.

"ఇందులో మీ తప్పేముంది? మీరు ఈ కాలం మనిషిలా లేరు. మా నాన్నగారికి గుండె నొప్పి మీ వల్ల రాలేదు. రాత్రి ప్రశాంతంగానే నిద్రపోయారు. ఉదయం తొమ్మిది గంటల వరకు బాగానే ఉన్నారు. కాఫీ తాగారు. టీ.వి. చూశారు. నాతో కొంతసేపు మాట్లాడారు కూడా. తర్వాత గుండెల్లో నొప్పిగా ఉందని అన్నారు. కొంతసేపు చూసి తగ్గకపోయేసరికి హాస్పిటల్‌కు తీసుకెళ్ళారు. అన్నయ్య ఉదయమే ఊరికెళ్ళాడు. పక్కింటివాళ్ళ సహాయంతో వదిన నాన్నగారిని హాస్పిటల్‌లో చేర్పించింది. అమ్మ ఒంటరిగా ఉంటుందని నేను ఇంట్లోనే ఉండిపోయాను అన్నయ్యకు మేసేజ్ అంది అతను హాస్పిటల్‌కు వచ్చాడట" అంది ఆ అమ్మాయి.

"గాడ్ ఈజ్ గ్రేట్. మీ నాన్నగారు ఇంటికి రాగానే నా సెల్‌కు ఫోన్ చేసి చెప్పగలరా? నేను రేపు ఉదయం వరకు మ్యారేజ్ హాల్‌లోనే ఉంటాను" అంటూ తన విజిటింగ్ కార్డు ఆమెకిచ్చాడు.

"తప్పకుండా ఫోన్ చేస్తాను" అంటూ ఆ కార్డు తీసుకుంది.

* * *

ఆ రోజు మధ్యాహ్నం మూడుగంటలకు మురళి తన కజిన్స్‌తో ఆరుబయట కుర్చీలో కూర్చుని మాట్లాడుతున్నాడు.


"అన్నయ్యా! ఆ అమ్మాయి చాలా బాగుంది కదూ?" అంది దివ్య మాటల మధ్య.

"ఎవరు?"

"గేటు దగ్గర నిలబడ్డ అమ్మాయి"

మురళి గేటువైపు చూశాడు. ఆ అమ్మాయి శివరాం చెల్లెలుగా ఉదయం తనకు పరిచయమైన అమ్మాయి. చటుక్కున లేచి ఆమెను సమీపించాడు. మురళిని చూచి ఆమె కూడా ముందుకు వచ్చి అతనితో "నాన్నగారు ఇంటికి వచ్చారు. నొప్పి తగ్గిపోయింది. భయపడాల్సిన అవసరం లేదని డాక్టరు చెప్పారట. ఉదయం మీ ఆందోళన చూశాక మీకు పర్సనల్‌గా వచ్చి చెప్పాలనిపించింది" అంది.

"మంచి పని చేశారు. నాకు చాలా రిలీఫ్‌గా ఉంది. కూర్చోండి" అంటూ తన కజిన్స్‌ని ఆమెకు పరిచయం చేశాడు.



"దివ్యా స్వీటు, సావరీ తీసుకురా. తర్వాత మా పెద్దరికీ కాఫీ పంపించు" అన్నాడు చెల్లెలితో.

"మీ ఆవిడ రాలేదా?" ఆ అమ్మాయి అడిగింది మురళిని.

"తనెక్కడుందో తెలియదు. అందుకే పిలుచుకు రాలేదు"

అర్థం కానట్లు చూసింది.

"నాకింకా పెళ్ళి కాలేదండీ" అన్నాడు నవ్వుతూ.

ఆ అమ్మాయి కూడా నవ్వింది. మాటల్లో ఆమె పేరు అలేఖ్య అని తెలిసింది అతనికి.

"నేను వెళ్ళొస్తానండీ. మీ ఆతిథ్యానికి థ్యాంక్స్. మా అన్నయ్యకు మీ గురించి చెప్పాను. నిన్న తను మీతో కొంచెం రాష్‌గా మాట్లాడాడట కదా. సారీ చెప్పమన్నాడు. మిమ్మల్ని ఇంటికి పిలుచుకొని రమ్మన్నాడు. మీరొస్తే మా నాన్నగారిని కూడా చూడొచ్చు" అంది అలేఖ్య.

"వీలైతే సాయంత్రం వస్తాను" అన్నాడు మురళి.

సాయంత్రం మురళి అలేఖ్య ఇంటికి వెళ్ళాడు. ఆ సాయంత్రమే కాదు తర్వాత ఎన్నో సాయంత్రాలు వాళ్ళింట్లో గడిపాడు. అతనికి అలేఖ్య ఎంతగానో నచ్చింది. ఆమె కంప్యూటర్ కోర్సులు చేసింది. సంగీతం నేర్చుకుంది. షటిల్, టెన్నికాయిట్ ఆటల్లో కాలేజీ ఛాంపియన్. చెస్, కారమ్స్ బాగా ఆడుతుంది. కవితలు రాస్తుంది. అన్నిటినీ మించి మంచి మాటకారి. ఆ కుటుంబంతో కలిసి సినిమాలకు, పిక్నిక్‌లకు వెళ్ళడం పరిపాటి అయింది అతనికి.

ఒక ఆదివారం సాయంత్రం అలేఖ్య ఇంటి మేడపైన కూర్చుని మాట్లాడుకోసాగారు ఇద్దరూ. మధ్యలో అలేఖ్య కిందకు వెళ్ళి కాఫీ తెచ్చింది.

"హాయిగా కాసేపు కూర్చోక ఎందుకు మళ్ళీ కిందకు వెళ్ళావు?" అన్నాడు మురళి.

"చల్లటి గాలి, వేడి కాఫీ, మంచి స్నేహితుడు, ఎంత మంచి కాంబినేషన్"

"ఆహా ఎంత మంచి కొటేషన్" అన్నాడు మురళి నవ్వుతూ.

ఇద్దరూ మౌనంగా కాఫీ తాగారు. కొంతసేపైన తర్వాత "అలేఖ్యా! నీతో ఒక విషయం మాట్లాడాలి" అన్నాడు మురళి.

"మాట్లాడు" అంది అలేఖ్య. ఆమె కళ్ళల్లో భయం కనిపించింది అతనికి.

"శ్రీధర్ అని నా ఫ్రెండ్ ఒకతను హైదరాబాదులోనే ఓ ఫార్మసూటికల్ కంపెనీలో రీజనల్ సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. మనిషి చాలా మంచివాడు. క్రమశిక్షణలో పెరిగినవాడు. మొన్న వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు అతనికోసం పెళ్ళి సంబంధాలేవైనా ఉంటే చెప్పమని వాళ్ళమ్మగారు నన్ను అడిగారు. నేను నీ గురించి చెబుదామని అనుకుంటున్నాను. నీవేమంటావు?"

అలేఖ్య ఒక నిమిషం ఏం మాట్లాడలేదు. తర్వాత చెప్పింది.

"నాకు పెళ్ళయిపోయింది"

"వాట్" అంటూ ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు మురళి.

"అవును. పెళ్ళిచేసుకోవడం, విడిపోవడం రెండు వెంట వెంటనే జరిగిపోయాయి"


"ఎందుకు విడిపోయారు? నీలాంటి బంగారాన్ని వద్దన్న ఆ దురదృష్టవంతుడెవరు?"

"నేనే అతన్ని వద్దన్నాను"

"నేను నమ్మలేకపోతున్నాను అలేఖ్యా. అంతా అబద్ధం. నీవు నన్ను ఆట పట్టిస్తున్నావు కదూ?"

"లేదు మురళీ. నీకు పూర్తిగా అర్థం కావాలంటే నేను జరిగినదంతా చెప్పాలి. నేను కాలేజీలో చదువుకొనే రోజుల్లో అరుణ్ అనే వ్యక్తిని ప్రేమించాను. అరుణ్ నా క్లాస్‌మేట్. అందం, తెలివితేటలు, చురుకుదనం అన్నీ ఉన్న అరుణ్ మంచి స్పోర్ట్స్‌మెన్ కూడా. మా ఇద్దరి మనసులూ కలిశాయి. చదువయ్యాక మా అమ్మానాన్నలతో మా ప్రేమ విషయం చెప్పాను. వాళ్ళు అడ్డు చెప్పలేదు. అప్పట్నుంచీ అరుణ్ మా ఇంటికి రాకపోకలు సాగించాడు. వాళ్ళ పెద్దలకు కూడా మా ప్రేమ విషయం తెలిసింది. మా పెళ్ళికి వాళ్ళూ ఒప్పుకున్నారు. మా నాన్నగారు నిశ్చితార్థం జరిపించారు. పెళ్ళికి తేదీ నిర్ణయించారు. ఇంతలో అరుణ్‌కు ఓ డబ్బున్నవాళ్ళ సంబంధం వెతుక్కుంటూ వచ్చింది. ఆ అమ్మాయి తండ్రి సినిమా నిర్మాత. రాజకీయంగా పలుకుబడి ఉన్నవాడు. ఆ తర్వాత అరుణ్ మా ఇంటికి రావడం మానేశాడు. చూసి చూసి నేనే అతనింటికి వెళ్ళాను. తను నన్ను ప్రేమించి పొరబాటు చేశాననీ, తనను మరచిపొమ్మని, మా పెళ్ళి జరగదని చెప్పాడు. నా గుండె బద్దలైంది. అతని తల్లిదండ్రులతో మారిన అతని వైఖరి గురించి చెప్పాను. జీవితంలో ఇలాంటివి ఎన్నో జరుగుతుంటాయని, వాటిని పట్టించుకోకూడదని, తమ కొడుకును మరచిపోయి హాయిగా ఇంకెవరినైనా పెళ్ళి చేసుకోమని సలహా ఇచ్చారు వాళ్ళు.

నేను అరుణ్ ఇచ్చిన షాకు నుంచి తేరుకోలేకపోయాను. నా పరిస్థితి చూసి మా నాన్నగారు, అన్నయ్య నాకు సంబంధాలు చూడటం మొదలుపెట్టారు. మా తాహతుకు మించిన కట్నం, లాంఛనాలతో ఓ డాక్టరుతో నా పెళ్ళి జరిగింది. మీ చెల్లెలి పెళ్ళి జరిగిన మ్యారేజ్ హాలులోనే ఘనంగా నా పెళ్ళి చేశారు. పెళ్ళయ్యాక భార్యాభర్తల మధ్య దాపరికాలు ఉండకూడదని నేను అమాయకంగా అరుణ్ విషయం ఆయనతో చెప్పాను. చెప్పి నేనెంత తప్పు చేశానో తర్వాత తెలిసింది నాకు. ఆ రోజు నుంచి చిత్రవధ మొదలైంది. అరుణ్ నిన్ను ఇక్కడ తాకాడా? నా ముద్దు బాగుందా? అరుణ్ ముద్దు బాగుందా? ఇలా నేను ఒకరితో చెప్పుకోలేని మాటలతో చిత్రహింసలు పెట్టాడు. నా వల్ల అమ్మానాన్నలకు మనశ్శాంతి కరువౌ తుందని ఆయన పెట్టే బాధలు మౌనంగా సంవత్సరం వరకు భరించాను. ఆ పైన నావల్ల కాక నాన్నగారికి, అన్నయ్యకు చెప్పాను. వాళ్ళూ



## తెలుగులో 'తిరుడా-తిరుడి'

తమిళంలో హిట్టయిన సినిమా 'తిరుడా-తిరుడి'ని తెలుగులో రీమేక్ చేస్తున్నారు. మాజీ ఎం.పి, నటుడు మోహన్ బాబు రెండో కుమారుడు మనోజ్‌కుమార్ హీరోగా ఈ సినిమా తీస్తున్నారట! ఆ సినిమాలో హీరోగా చేసిన నూనూగు మీసాల కుర్రాడు ధనుష్ ఇప్పుడు తమిళంలో అగ్రహీరోలతో పోటీ పడుతున్నాడు. 'మన్మథ రాసా..' అనే పాటతో అతనికి లక్షలాదిమంది అభిమానులు పుట్టుకొచ్చారంటే అతిశయోక్తి కాదేమో! తెలుగులోనూ తీస్తున్న ఈ సినిమా అదే లెవెల్లో రికార్డులను నెలకొల్పుతుందని ఆ సినిమా యూనిట్ చెబుతోంది.

ఆయనకు చెప్పి చూశారు. ఫలితం కనిపించలేదు. నేను విడాకులు పొందాను"

ఆమె కంటినుంచి ధారగా కారుతున్న కన్నీటిని చూసి చలించిపోయాడు మురళి. ఎప్పుడూ చలాకీగా ఉండే అలేఖ్య అలా కన్నీరు పెట్టడం చూడలేకపోయాడు.

"నిన్ను చూస్తే ఎవరూ ఇంత బాధ గుండెల్లో దాచుకొన్నావని అనుకోరు. నీకూ మంచిరోజులొస్తాయి బాధపడకు. శ్రీధర్ చాలా విశాలభావాలు ఉన్నవాడు. నేను నీ విషయం అతనికి చెబుతాను. అతను సరేనంటే..."

"వద్దు మురళీ వద్దు. నీవన్నట్లు అతను మంచివాడే కావచ్చు. కాని రేపు అతని మనసు కూడా మరి నన్ను సతాయించడం మొదలు పెడితే తట్టుకొనే శక్తి నాకు లేదు. నీకు అరుణ్ నచ్చాడా, నీ మొదటి భర్త నచ్చాడా లేక నేను నచ్చానా? మా ముగ్గురిలో ఎవరు ఎక్కువ ఇష్టం నీకు? అన్న ప్రశ్నలు ఎదురవ్వొచ్చు"

"అందరు మనుషులూ ఒక్కలా ఉండరు. శ్రీధర్‌ను చూశావంటే నీ అభిప్రాయం మార్చు కుంటావు. నేను శ్రీధర్‌ని నీకు పరిచయం చేస్తాను"

"నీ ఇష్టం. నాకు అతని మీద నమ్మకం కలగకుంటే మాత్రం నన్ను బలవంతం చేయకు"

"అలాగే"

మురళి శ్రీధర్‌తో అలేఖ్య విషయం మాట్లాడాడు. అలేఖ్య అందం గురించి, మంచితనం గురించి చెప్పాడు. శ్రీధర్ ఆమెను చూడటానికి అంగీకరించాడు. ఓ రోజు సాయంత్రం హోటల్ లాన్‌లో వాళ్ళ పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశాడు మురళి.

అలేఖ్యను చూడగానే మురళి చెప్పిం దాంట్లో కొంత కూడా అతిశయోక్తి లేదనిపించింది శ్రీధర్‌కు. వాళ్ళను ఒకరి కొకరిని పరిచయం చేసి స్నేహితుడికి ఫోన్ చెయ్యాలని చెప్పి మురళి దూరంగా వెళ్ళాడు. తమకు ఏకాంతం కల్పించాలనే అతనలా వెళ్ళిపోయాడని వాళ్ళకు అర్థమైంది.

మురళి తిరిగి వచ్చేసరికి వాళ్ళిద్దరూ టిఫిన్ తినకుండా అతని కోసమే కాచుకుని ఉండటం చేసి, "అయ్యో మీరు తినెయ్యక పోయారా? టిఫిన్ చల్లారిపోయి ఉంటుంది" అన్నాడు నొచ్చుకుంటూ.

"అవును చల్లారిపోయింది" అన్నాడు శ్రీధర్ ముక్తసరిగా. ఆ మాటలో శ్లేష వినిపించింది మురళికి. అయితే అర్థం కాలేదు.

మరుసటి రోజు శ్రీధర్‌ని అలేఖ్య ఎలా ఉందని అడిగాడు మురళి.



## బలాత్కరించిన ధర్మ గురువు

ఇది చైనాలో జరిగింది. అతని పేరు లియూ చియా కువా. ఇతనొక ధర్మగురువు. 13 మంది మహిళలను బలాత్కరించాడు. తన శిష్యుల దగ్గర కొన్ని వేల డాలర్లను తస్కరించిన నేపథ్యంలో ధర్మగురువుకు చైనా ప్రభుత్వం ఉరిశిక్ష విధించిందట! హువాన్ ప్రాంతపు ఓ కోర్టు ఈ తీర్పును ప్రకటించింది. బలాత్కరించబడిన మహిళల్లో ఇద్దరు యువతులు కాగా, ఆరుగురు అవివాహితులు. ఇతనికి తన ప్రాంతంలో 8 వేల శిష్యులువున్నారట!

"సారీ మురళీ ఆ అమ్మాయి నాకు నచ్చలేదు" అన్నాడు శ్రీధర్.

"ఆ అమ్మాయి నచ్చలేదా లేక ఆమెకు ఇదివరకే పెళ్ళయిందని వద్దంటున్నావా?"

"పెళ్ళయిందన్న విషయం తెలిసే ఆమెను చూడటానికి వచ్చానుగా. కారణం అదికాదు, ఎందుకు నచ్చలేదో నేను చెప్పలేకున్నాను."

"ఫర్వాలేదు. సారీ నిన్ను ఇబ్బంది పెట్టి నట్లున్నాను.

"నేనే సారీ చెప్పాలి. నిన్ను నిరాశ పరుస్తున్నందుకు"

"అదేం లేదు. మ్యారేజస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్. ఇదో ప్రయత్నం. అంతే."

అలేఖ్యతో శ్రీధర్ నిర్ణయం ఎలా చెప్పాలో తెలియక ఇబ్బంది పడ్డాడు మురళి. అతని ముఖం చూసి "మురళీ ఎందుకలా బాధపడ తావు? అతని నుంచి ఆ జవాబు నేను ముందే ఊహించాను. పెళ్ళయి ఒంటరిగా ఉన్న ఆడ దాన్ని పెళ్ళికాని మగవాడు పెళ్ళి చేసుకోవ డానికి ఇష్టపడడు" అంది.

"ఎందుకు ఇష్టపడకూడదు? నీకేం తక్కువ? నిన్ను చేసుకొనే అదృష్టం అతనికి లేదు" అన్నాడు మురళి.

"నన్ను చేసుకోవడం అదృష్టమే అయినప్పుడు నీవెందుకు ఆ అదృష్టాన్ని కోరుకోవడం లేదు మురళీ" అంది అలేఖ్య.

ఒక్క క్షణం ఆమె అన్న మాటలు అతనికి అర్థం కాలేదు. అర్థమయ్యాక ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు.


"నా మంచితనం గురించి శ్రీధర్‌కు, అతని మంచితనం గురించి నాకు ఎంతో గొప్పగా చెప్పావు. మనుషుల్లో మంచితనం మాత్రమే చూడగలిగే మంచి మనసున్న నిన్ను చేసుకొనే అదృష్టం నాకు లేదా?"

మురళి ఏం మాట్లాడలేదు.

"ఎవరో అపరిచిత వ్యక్తిని చేసుకొనే కంటే నాకు ఆత్మీయుడవైన నిన్ను చేసుకుంటే నేను సంతోషంగా ఉంటాను. చెప్పు మురళీ. నేను నీకు తగనా?"

"నేనే నీకు తగను అలేఖ్యా. ప్రతిరోజు నేను నా మొఖం అద్దంలో చూసుకుంటూనే ఉంటాను. నా అందం ఏ పాటితో నాకు తెలుసు. కాలేజీలో ఫ్రెండ్స్ నన్ను 'నల్లనయ్య' అని పిలిచేవారు కూడా. అందుకే కాబోయే భార్య విషయంలో ఎలాంటి ఆశలూ పెట్టుకోలేదు నేను"

"అందంగా ఉన్న అరుణ్ వల్ల, నా భర్త వల్ల నేను ఎలాంటి చేదు అనుభవాల్ని పొందానో నీకు తెలుసు. అలా అని అందంగా ఉన్న



# (గళ్ల) నుడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | |
| 4 | ■ | | ■ | 5 | | ■ |
| 6 | | | ■ | ■ | ■ | 7 |
| | ■ | ■ | 8 | ■ | 9 | |
| ■ | 10 | 11 | | ■ | ■ | |
| 12 | ■ | | ■ | 13 | 14 | |
| 15 | | | | ■ | | ■ |

## ఆధారాలు:

కూర్పు : గుమ్మా ప్రసాదరావు

### అడ్డం

1. వాడుకలో నున్న ముద్ర
3. నిబంధనంలో సగం అర్థం
5. అర్థము
6. చూపుడు వ్రేలు
9. కాగితమందు ఒక వైపుట
10. అదా, కొను అంటే దాగోవాలా?
13. అక్కచెల్లెళ్ళలో పెద్దది
15. రెండు శిరస్సులు కలిస్తే ఒక్కొక్కనికి ఔతుందా?

### నిలువు

2. పవిత్రురాలు
3. భూమి
4. పరిమితమైనదే
7. కుతంత్రములు పన్నువారిని ఈ జంతువుతో పోలుస్తారు
8. వినమంటే ఆకాశం చూపించాలా?
11. తలకొక పరిమాణమా?
12. అబ్బురము
14. కబళము క్రిందనుంచి చూడు

**పజిల్ చేరవలసిన తేదీ**
**06-03-2004**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పన అందచేస్తాము**

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ........................................

చిరునామా........................................

........................................

........................................

పిన్‌కోడ్ : ☐☐☐☐☐☐

**11-02-2004 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. డి. వసంత, హైదరాబాద్
2. వి. రామ్‌మోహన్‌రావు, నెల్లూరు
3. కె. హైమావతి, గూడూరు
4. వి. శ్రీనివాసన్, చెన్నై
5. కె.యస్. కుమారి, ఒంగోలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | ని | క | రం | ■ | కం | త |
| మ | ■ | న | ■ | మం | చు | ■ |
| త | యా | రు | ■ | ■ | ■ | భూ |
| ము | ■ | ■ | గా | ■ | కా | సు |
| ■ | అ | నా | థ | ■ | ■ | రు |
| తె | ■ | లు | ■ | పో | ర | డు |
| ర | త్నా | క | రం | ■ | ణం | ■ |

---

వారంతా మంచివాళ్ళు కారని కాదు నా ఉద్దేశ్యం. మనిషిని కొలవడానికి అందమే ప్రమాణం కాదు అంటున్నాను"

"అయినా ఎందుకో నీలాంటి అందగత్తెను పెళ్ళి చేసుకోవాలనుకోవడం దురాశే అవుతుంది, ప్రపోజల్ నీదైనా కూడా."

"చూడు మురళీ! పెళ్ళికి ముందే మనుషులు ఈ అందం గురించి మాట్లాడేది. ఒకసారి పెళ్ళయ్యాక, బంధం ఏర్పడ్డాక భర్తకు భార్య, భార్యకు భర్త అందంగానే కనిపిస్తారు. అంటే ఆ అందం బాహ్య సౌందర్యానికి సంబంధించినది కాదు. తన జీవిత భాగస్వామి వ్యక్తిత్వం, ఆత్మ సౌందర్యం అవగతమైనందు వల్ల కనిపించే అందం అది."

"నిజమే కానీ.."

"ఇంకో విషయం చెబుతాను. బిడ్డకు అనారోగ్యంగా ఉందని ఆందోళన పడుతున్న ఇల్లాలు ఆ సమయంలో వీధిలో కనిపించిన భర్తను చూడగానే రిలీఫ్ పొందుతుంది. అతను అనాకారి అయినా కూడా. ఎందుకంటే ఆడదానికి తన సమస్యల్ని పరిష్కరించే, కనిపించే దేవుడు తన భర్తే. ఆ రిలీఫ్ అందమైన ఎదురింటాయన కనబడితే రాదు. ఆనందమైన సంసార జీవితంలో వ్యక్తులు మాత్రమే ఇద్దరు. మనసు ఒకటే. అందం పాత్ర చాలా తక్కువ."

"నాకు కొద్దిగా సమయం కావాలి. నేను ఆదివారం ఏ విషయం నీకు చెబుతాను"

"అలాగే. నీకు మనస్ఫూర్తిగా ఇష్టముంటేనే మనం పెళ్ళి చేసుకుందాం. మురళీ నీకొక విషయం చెబుతాను. నా మీద కోపగించుకోవుగా?" అంది అలేఖ్య.

"అలాగే చెప్పు"

"శ్రీధర్ నన్ను నిరాకరించడానికి కారణం నేనే. నిన్నే నా మనసంతా నింపుకున్న నేను ఆయన్ని నేను నచ్చలేదని నీతో చెప్పమన్నాను"

ఆమె తనను అంతలా ప్రేమించడం మురళిని ఎంతో ఆశ్చర్యపరిచింది.

ఆదివారం అలేఖ్యతో "నీ విషయం మా అమ్మానాన్నలతో మాట్లాడాను. వాళ్ళూ ఎంతో ప్రోత్సాహమిచ్చారు" అన్నాడు మురళి.

"అలాగా. చాలా సంతోషం. మరి మీ అభిప్రాయం చెప్పలేదు" అంది అతని వైపు కుతూహలంగా చూస్తూ.

"నేను ఔనని నిర్ణయించుకున్నాకే కదా మా అమ్మానాన్నలతో మాట్లాడుతాను. ఈ నల్లనయ్య నిన్ను పెళ్ళిచేసుకోబోతున్నాడు" అన్నాడు మురళి అలేఖ్య వైపు ప్రేమగా చూస్తూ.

"నల్లనయ్య కాదు చల్లనయ్య" అంది అలేఖ్య ఆనందంగా.

*